www.aksharadarbar.com
బుధవారం 15, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :87 | సంపుటి :02 | పేజీలు : 03 | వెల : 05

రాకేశ్ రెడ్డి ఎన్నిక కావాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్సీ ఎన్నికపై సమావేశం

నల్గొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికపై పార్టీ నాయకులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గత నాలుగు పర్యాయాలు తమకు అవకాశమిచ్చారని కేటీఆర్ అన్నారు. గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారని.. రావాల్సిన ఉద్యోగాలు, వసతుల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. ఉత్సాహవంతుడైన యువకుడు రాకేష్ రెడ్డి శాసనమండలిలోకి రావాలని ఆకాంక్షించారు. — అక్షర దర్బార్, హైదరాబాద్

ప్రైవేటు వసూళ్లు

- కొన్ని పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు వ్యవస్థకు ప్రోత్సాహం
- ప్రైవేటు డ్రైవర్ల చేతికి పోలీస్ శాఖ వాహనాలు
- అక్రమార్జనలో మీడియేటర్లుగా ప్రైవేటు డ్రైవర్లు
- వీరి ద్వారే మాఫియాల నుంచి ముడుపుల వసూలు
- స్వప్రయోజనాల కోసం కొందరు సహకారం
- మానుకోట జిల్లాలో దర్జాగా సాగుతున్న దందా

పోలీసు శాఖలో కొందరు అధికారులు కాసుల సేకరణే కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం అందినకాడికి దండుకునేందుకు అడ్డదారుల్లో పయనిస్తున్నారు. ఈ క్రమంలో తాము విధులు నిర్వహిస్తున్న పోలీసు స్టేషన్ లో ప్రైవేటు వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. పోలీస్ శాఖ తమకు కేటాయించిన వాహనాలను ప్రైవేటు డ్రైవర్లకు అప్పగిస్తున్నారు. ముడుపుల వసూళ్ల కోసం సదరు ప్రైవేటు డ్రైవర్లను మీడియేటర్లుగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రైవేట్ డ్రైవర్లు అధికారి చెప్పినట్లు మాఫియాల నుంచి ఆమ్యామ్యాలను వసూలు చేస్తున్నారు. పీడీఎస్ రైస్, బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ఫిక్స్ డ్ అమౌంట్ వసూళ్ల బాధ్యతలు సక్సెస్ గా నిర్వహిస్తున్నారు. ఇల్లీగల్ బిజినెస్ కు కేరాఫ్ గా మారిన మహబూబాబాద్ జిల్లాలోని వివిధ ఠాణాల పరిధిలో దర్జాగా ఈ దందా కొనసాగుతోంది.

– అక్షర దర్బార్, నిఘా విభాగం

03

ఒకే ఇల్లు రెండు ఇంటి నెంబర్లు

అక్రమార్కులకు అండగా గ్రేటర్ సిబ్బంది

03

వెలుగులోకి జీడబ్ల్యూఎంసీ ఉద్యోగుల లీలలు

ఒకే ఇంటికి రెండు ఇంటి నెంబర్లు కేటాయించిన ఉదంతం ఇటీవల వెలుగులోకి వచ్చింది. నిబంధనలు పాటించాల్సిన ఉద్యోగులు తప్పుదారి పడుతున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడుతున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అందినకాడికి దండుకోవడానికి గ్రేటర్ వరంగల్ ఉద్యోగులు ఎంతటికైనా తెగిస్తారు అని చెప్పడానికి ఇదే ఉదాహరణ. వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రూల్స్ కు తగ్గట్టు తీసుకోవాల్సి ఉండగా, ఇవేమి చూడకుండానే అమ్యామ్యాలకు అలవాటు పడి సంతకాలు చేసేస్తున్నారు. బేరసారాలకు తలగ్గి రూల్స్ కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం భూ యజమానులకు లేని తలనొప్పి తెచ్చిపెడుతున్నారు. భూ కబ్జాదారులకు ఇంటి నెంబర్ కేటాయించి వారికి బలాన్ని చేకూరుస్తున్నారు. వారు ఆ ఇంటినెంబర్ తో మరోకరికి దర్జాగా రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. అసలు యజమానికి విషయం తెలిసే సరికి స్థలానికి చెందిన దస్త్రాలు చేతులు మారుతున్నాయి. అసలు యజమానులు స్థలం తమదే అని రుజువు చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

నేడు బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా గురువారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలను కోరారు.

— అక్షర దర్బార్, హైదరాబాద్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఏర్పాట్లు

జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్

అక్షర దర్బార్, జనగామః వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి స్థానానికి జరిగే ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ తెలిపారు. ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్సీకి రాజీనామా చేయడంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైందని పేర్కొన్నారు. ఈనెల 27న పోలింగ్ నిర్వహించడానికి సర్వం సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు గ్రాడ్యుయేట్లు 23,419 మంది ఉన్నారని తెలిపారు. వీరిలో పురుషులు 14,915, మహిళలు 8,503, ఇతరులు ఒక్కరు ఉన్నారని తెలిపారు. వీరిలో 85 సంవత్సరాలు పైబడిన వారు ముగ్గురు ఉన్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు 725 మంది ఉండగా వీరిలో 506 మంది పురుషులు, 219 మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్ ఘనపూర్ డివిజన్లు ఉండగా అందులో జనగామ డివిజన్ లో మొత్తం 14,886 ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు, 9,341, మహిళలు 5,544 , ఇతరులు ఒక్కరు ఉన్నారని వివరించారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ లో మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్లు 8,533 మంది ఉండగా వీరిలో పురుషులు 5,574, మహిళలు 2,959 మంది ఉన్నారని వెల్లడించారు.

ఎమ్మెల్సీ ఓట్ల వివరాలు ఆన్ లైన్ లో చూసుకోవచ్చని సూచించారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

రేకంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అక్షర దర్బార్ దుగ్గొండి: గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బేకంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక నిధులతో పలు సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రూ.10 లక్షల నిధులతో గ్రామంలోని గొల్లవాడకు సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు, మాదారపు కన్నయ్య, నాయకులు ఇంగోలి రాజేశ్వరరావు, జంగిలి రవి, పొన్నం జనార్దన్, రాజన్న, డాగం శివాజీ, సుఖినే నాగరాజు, హింగే రామారావు, అసాలా ఐలయ్య, గట్టికొప్పుల నరసింహస్వామి, అసాల అశోక్, కానుగుల కోటి, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు

10 రోజులు సినిమా థియేటర్లు బంద్

అక్షర దర్బార్, హైదరాబాద్ః తెలుగు ప్రేక్షకులకు తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఊహించని షాక్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో పది రోజులపాటు సినిమా థియేటర్లు బంద్ కానున్నాయి. ఆక్యుపెన్సీ తక్కువ ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల యాజమాన్యాలు తాత్కాలిక విరామం ప్రకటించాయి. శుక్రవారం నుంచి పది రోజులపాటు సినిమాలు ప్రదర్శించవద్దని తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు, ఇతర కారణాలతో ఇటీవల పెద్ద సినిమాలు రిలీజ్ కాలేదు. దీంతో సినిమా హాళ్ళకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. నగరాలతో పోలిస్తే పట్టణాలు, మండలాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉందంటూ.. తెలంగాణ థియేటర్స్ అసోసియేషన్ ఈమేరకు నిర్ణయం తీసుకుంది.

అధికారులను వివరాలు అడుగుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

స్ట్రాంగ్ రూముల పరిశీలన

ఏనుమాముల మార్కెట్ లో ఈవీఎంలను తనిఖీచేసిన కలెక్టర్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధిః వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములను హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ బుధవారం పరిశీలించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని మార్కెట్ యార్డులో భద్రపరిచిన విషయం తెలిసిందే. హనుమకొండ జిల్లా పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించి అక్కడి రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల షట్టర్ల తాళాలకు వేసిన సీళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్ బుక్ లను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. రికార్డుల నిర్వహణ వివరాలను ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట తహసీల్దార్లు విజయ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు

మంత్రులకు విన్నవిస్తున్న దండు రమేష్

తాడిచెర్ల డేంజర్ జోన్ సమస్యపై వినతి

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల జెన్ కో ఉపరితల బొగ్గు గని డేంజర్ జోన్ ప్రాంతంలోని నివాస గృహాలు, బ్లాస్టింగ్ దెబ్బలతో కూలిపోయిన నివాస గృహాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ దండు రమేష్ వినతిపత్రం అందజేశారు. త్వరగా సమస్య పరిష్కరానికి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

ఉపాధ్యాయులపై దాడి హేయమైన చర్య

పీఆర్టీయూ నడికూడ మండల అధ్యక్షులు అచ్చ సుదర్శన్

అక్షర దర్బార్, పరకాల : ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఏకరీతిన టీఏ, డీఏ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించడం హేయమైన చర్యని పీఆర్టీయూ నడికూడ మండల అధ్యక్షులు అచ్చ సుదర్శన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు విరుద్ధంగా సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో తక్కువ పారితోషకం చెల్లించడం సరైనది కాదని అన్నారు. రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జి చేసి గాయపరిచారని. ఇక ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎలక్షన్స్ అయిన రోజే ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇప్పించే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

అంగన్ వాడీ టీచర్ దారుణ హత్య

తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఘటన

అక్షర దర్బార్, ములుగు: ములుగు జిల్లా తాడ్వాయి మండల పరిధిలో అంగన్వాడీ టీచర్ దారుణ హత్యకు గురైంది. తాడ్వాయి మండలం కాటాపురం ఊళ్లో అంగన్వాడీ టీచర్ గా సుజాత విధులు నిర్వర్తిస్తోంది. మంగళవారం మధ్యాహ్నం డ్యూటీ ముగియగానే తన స్వగ్రామం ఏటూరునాగారానికి పయనమైంది. బుధవారం ఉదయం తాడ్వాయి సమీపంలో అటవీ ప్రాంతంలో కొందరు కూలీ పనుల కోసం వెళ్లగా అక్కడ సుజాత మృతదేహం కనిపించింది. దీంతో షాక్ గురైన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఈ మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సుజాత మెడకు గట్టిగా స్కార్ఫ్ చుట్టి ఉరేసి హతమార్చినట్లుగా ప్రాథమికంగా గుర్తించారు. ఆమె ఒంటిపై ఉన్న 4 తులాల బంగారం, సెల్ ఫోన్ దుండగులు ఎత్తుకెళ్లారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

ప్రైవేటు వసూళ్లు

- కొన్ని పోలీస్ స్టేషన్లలో ప్రైవేటు వ్యవస్థకు ప్రోత్సాహం
- ప్రైవేటు డ్రైవర్ల చేతికి పోలీస్ శాఖ వాహనాలు
- అక్రమార్జనలో మీడియేటర్లుగా ప్రైవేటు డ్రైవర్లు
- వీరి ద్వారే మాఫియాల నుంచి ముడుపుల వసూలు
- స్వప్రయోజనాల కోసం కొందరు సహకారం
- మానుకోట జిల్లాలో దర్జాగా దందా

అక్షర దర్బార్, నిఘా విభాగం:

పోలీసు శాఖలో కొందరు అధికారులు కాసుల సేకరణే కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం అంది నకాడికి దండుకునేందుకు అడ్డదారుల్లో పయనిస్తు న్నారు. ఈ క్రమంలో తాము విధులు నిర్వహిస్తున్న పోలీసు స్టేషన్ లో ప్రైవేటు వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ శాఖ తమకు కేటాయించిన వాహనాలను ప్రైవేటు డ్రైవర్లకు అప్పగిస్తున్నారు. ముడుపుల వసూళ్ల కోసం సదరు ప్రైవేటు డ్రైవర్లను మీడి యేటర్లుగా వినియోగిస్తున్నారు. దీంతో ప్రైవేట్ డ్రైవర్లు అధికారి చెప్పినట్లు మాఫియాల నుంచి ఆమ్యామ్యాలను వసూలు చేస్తున్నారు. పీడీఎస్ రైస్, బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ఫిక్స్ డ్ అమౌంట్ వసూళ్ల బాధ్యతలు సక్సెస్ గా నిర్వహిస్తున్నారు. ఇల్లీగల్ బిజినెస్ లకు కేరాఫ్ గా మారిన మహబూబాబాద్ జిల్లాలోని వివిధ ఠాణాల పరిధిలో దర్జాగా ఈ దందా కొనసాగు తుంది.

ప్లాన్ ప్రకారమే...

శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం పోలీసు స్టేషన్ల నిర్వహణకు ప్రత్యేకంగా వాహనాలు సమకూర్చింది. వీటికి పోలీసు శాఖకు చెందిన డ్రైవర్లను కూడా కేటాయించింది. అయితే వివిధ కారణాలవల్ల ఈ డ్రైవర్లలో పలువురు పోలీసు శాఖ స్టేషన్లకు కేటాయించిన వాహనాలకు డ్రైవర్ గా విధులు నిర్వర్తించడం లేదు. ఇరవై నాలుగు గంటలు అందుబా టులో ఉండలేక కొందరు, స్థానిక పరిస్థితుల కారణంగా మరికొందరు పోలీస్ శాఖ డ్రైవర్లు విధులకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో ఆయా ఠాణాలో తమ స్థానంలో ప్రైవేటు డ్రైవర్ పనిచేసేలా శాఖ డ్రైవర్, సంబంధిత అధికారి మధ్య అవగాహన కుదురుతున్నట్లు తెలిసింది. ఫలితంగా ప్రైవేట్ డ్రైవర్ కు పోలీస్ శాఖ డ్రైవర్ తమ వేతనం నుంచి నెలనెలా కొంత డబ్బు అంద జేస్తున్నట్లు సమాచారం. ఇదంతా ప్లాన్ ప్రకారమే జరు గుతున్నట్లు ప్రచారంలో ఉంది. శాఖ డ్రైవర్లకు తమ ముడుపుల వ్యవహారం తెలుస్తుందని కొందరు, ప్రైవేటు డ్రైవర్ల ద్వారైతే ముడుపుల వసూళ్లలో సమస్యలు తలెత్త వని కొందరు అధికారులు ప్రైవేట్ వ్యవస్థను ప్రోత్సహిస్తు న్నట్లు తెలుస్తోంది. దీంతో వివిధ ఠాణాల్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ వో)ల వెహికల్స్ ను ప్రైవేట్ డ్రైవర్లు నడుపుతున్నారు. వసూళ్లలోనూ కీలకంగా వ్యవహరిస్తు న్నారు. మానుకోట జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో ఇదే పరిస్థితి నెలకొంది.

మాఫియాల నుంచి...

అక్రమ వ్యాపారాలకు మహబూబాబాద్ జిల్లా అడ్డాగా మారింది అనేది ప్రచారంలో ఉంది. ఈ జిల్లాలో కురవి, సిరోల్ ప్రాంతాలకు చెందిన కొందరు వ్యాపారులు పీడీఎస్ రైస్ బిజినెస్ చేస్తున్నారు. స్థానికంగా సేకరిం చిన పీడీఎస్ రైస్ ను లారీలు, వ్యాన్ల ద్వారా మానుకోట జిల్లా మీదుగా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు తరలిస్తు న్నారు. ఈ వ్యవహారంలో తమకు సహకరిస్తున్న పోలీస్ అధికారులకు సదరు వ్యాపారులు ఒక్కో లోడ్ లెక్కన అవగాహన ప్రకారం ముడుపులు ముట్టజెపుతున్నట్లు వినికిడి. మరిపెడ ప్రాంతంలో కొందరు వ్యాపారులు గుడుంబా తయారీ కోసం వినియోగించే బెల్లాన్ని ఇతర రాష్ట్రాల నుంచి లారీలు, వ్యాన్ల ద్వారా రవాణా చేసుకుని స్థానికంగా గుడుంబా తయారీదారులకు సరఫరా చేస్తున్నారు. ఈ వ్యాపారాలు కూడా తమకు సహకరి స్తున్న జిల్లాలోని కొందరు పోలీసు అధికారులకు ఫిక్స్ డ్ ముడుపులు సమర్పించుకుంటున్నట్లు ప్రచారంలో ఉంది. ఇదే జిల్లాలో వాగుల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వ్యాపారుల నుంచీ పోలీసు అధికా రులకు కొందరికి ముడుపులు అందుతున్నాయనే ఫిర్యాదులు ఉన్నాయి. ఈ పీడీఎస్ రైస్, బెల్లం వ్యాపారులు, ఇసుకాసురుల నుంచి ముడుపులు వసూలు చేసి సంబంధిత పోలీస్ అధికారులకు కొందరికి అందజేయడంలో ప్రైవేటు డ్రైవర్లే ప్రధాన భూమిక పోషిస్తున్నట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)కి చిక్కకుండా పోలీస్ అధికారులు కొందరు ముడుపుల వసూళ్లకు ఇలా ప్రైవేటు డ్రైవర్లను వాడుకుంటున్నట్లు తెలుస్తుంది.

ఉన్నతాధికారుల ఆరా

తాజాగా ఈ ప్రైవేట్ వ్యవహారం పోలీసు ఉన్నతాధికా రుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. దీంతో నిఘా విభాగాల అధికారులు ఈ వ్యవహారంపై జిల్లాలో తమ నెట్ వర్క్ ద్వారా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ప్రైవేట్ డ్రైవర్లు, వారి ద్వారా సాగుతున్న వసూళ్ల దందా, పీడీఎస్ రైస్, గుడుంబా బెల్లం వ్యాపారం, ఇసుక అక్రమ రవాణా చేస్తున్నది ఎవరెవరు అనే సమాచారాన్ని సేకరి స్తున్నట్లు తెలిసింది.

ఒకే ఇల్లు..
రెండు ఇంటి నెంబర్లు

- అక్రమార్కులకు అండగా గ్రేటర్ సిబ్బంది
- వెలుగులోకి జీడబ్ల్యూఎంసీ ఉద్యోగుల లీలలు

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: ఒకే ఇంటికి రెండు ఇంటి నెంబర్లు కేటాయించిన ఉదంతం ఇటీవల వెలుగు లోకి వచ్చింది. నిబంధనలు పాటించాల్సిన ఉద్యోగులు తప్పుదారి పడుతున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడు తున్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అందినకాడికి దండుకోవడానికి గ్రేటర్ వరంగల్ ఉద్యోగులు ఎంతటి కైనా తెగిస్తారు అని చెప్పడానికి ఇదే ఉదాహరణ. వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రూల్స్ కు తగ్గట్టు తీసుకోవాల్సి ఉండగా, ఇవేమి చూడ కుండానే అమ్యామ్యాలకు అలవాటు పడి సంతకాలు చేసే స్తున్నారు. బేరసారాలకు తలొగ్గి రూల్స్ కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం భూ యజమానులకు లేని తలనొప్పి తెచ్చిపెడుతున్నారు. భూ కబ్జా దారులకు ఇంటి నెంబర్ కేటాయించి వారికి బలాన్ని చేకూరుస్తు న్నారు. వారు ఆ ఇంటినెంబర్ తో మరొకరికి దర్జాగా రిజిస్ట్రేషన్ చేసేస్తున్నారు. అసలు యజమానికి విషయం

తెలిసే సరికి స్థలానికి చెందిన దస్త్రాలు చేతులు మారుతు న్నాయి. అసలు యజమానులు స్థలం తమదే అని రుజువు చేసుకోవడానికి నానా తంటాలు పడుతు న్నారు.

ఒకే ఇంటికి రెండు ఇంటి నెంబర్లు కేటాయించిన సంఘటనపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ కు బాధితురాలు ఫిర్యాదు చేశారు. హనుమకొండ హంటర్ రోడ్డుకు చెందిన ఎర్రబెల్లి శ్రీమతి 2022లో హంటర్ రోడ్డులో స్థలం కొనుగోలు చేసి (డాక్యుమెంట్ నెంబర్ 4503/2022), ఆ తర్వాత గ్రేటర్ కార్పొరేషన్ కు తగిన రుసుములు చెల్లించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం నిర్మాణం చేపట్టి నట్లు తెలిపారు. స్థలానికి చెందిన పత్రాలను అధికారు లకు సమర్పించగా ఇంటినెంబర్ కేటాయించగా పన్ను కూడా చెల్లించినట్లు చెప్పారు. ఇది ఇలా ఉండగా ఇటీవల అదే ఇంటికి మరోసారి వేరే వారి పేర ఇంటి నెంబర్ కేటాయించారని పేర్కొన్నారు. ఉన్నఇంటినెం బర్ కే తప్పుడు పత్రాలు సమర్పించిన వారికి మరోసారి ఇంటి నెంబర్ ఎలా కేటాయిస్తారని ఆమె ప్రశ్నించారు. నూతనంగా ఇంటి నెంబర్ పొందిన వారు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె వాపోయారు. నూతనంగా ఇంటి నెంబర్ పొందిన వారి లింక్ డాక్యు మెంట్లను పరిశీలించాలని ఉన్నతాధికారులను ఆమె కోరారు. వారి లింక్ డాక్యుమెంట్లను పరిశీలిస్తే వారి స్థలం ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, వారికి పరిహారం సైతం ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణ సమయంలో స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించిన డాక్యు మెంట్లతో తమ స్థలాన్ని వారి స్థలంగా చూపించి తప్పుడు ఇంటి నెంబర్ పొందారని వివరించారు. పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తప్పుడు పత్రాలు సమ ర్పించిన వారి ఇంటి నెంబర్ రద్దు చేయాలని ఆమె కోరు తున్నారు. తప్పుడు పత్రాలు సమర్పించిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, వారికి సహకరించిన గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

అందుబాటులో టెట్ హాల్ టికెట్లు

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో టెట్ అభ్యర్థులు బుధవారం నుంచి తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే వెసు లుబాటును అధికారులు కల్పించారు. ఈ నెల 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు విద్యాశాఖ టెట్ నిర్వహించనుంది. తొలిసా రిగా ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పద్ధతి (సీబీటీ)లో ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి. ఈ ఏడాది టెట్ పరీక్షకు మొత్తం 2.86 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 45,582 మంది సర్వీస్ టీచర్లు కూడా దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

నేడు నగరంలో కరెంట్ కట్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి: నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం మూడు గంటల పాటు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజినీర్ (ఆపరేషన్స్) ఎస్.మల్లికార్జున్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు దేశాయిపేట, బాలాజీనగర్, ఎంహెచ్ నగర్, నజరత్ పుర, ఆరెపల్లి అయ్యప్పగుడి ఏరియా, వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రాంతం, పోచమ్మమైదాన్ శాంతినగర్, 2వ బ్యాంక్ కాలనీ, గాయత్రి కాలనీ, మార్కండేయ గుడి ప్రాంతం, 80ఫీట్ రోడ్డు, భారతి డిగ్రీ కాలేజీ ఏరియా, కీర్తినగర్, గరీబ్ నగర్, గొర్రెకుంట, ఖిలావ రంగల్, ఆదర్శనగర్, చింతల్, పుప్పాలగుట్ట ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కరెంట్ తీగలపై ఉన్న చెట్లు నరికివేత, లైన్ మెయింటనెన్స్ పనుల్లో భాగంగా మూడు గంటల పాటు కరెంట్ సరఫరా నిలిచిపో తుందని ఆయన వివరించారు.

పార్ట్ టైం అధ్యాపకుల ధర్నా

అక్షర దర్బార్, హనుమకొండ: కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం అధ్యాపకులు తమ డిమాండ్లను నెరవేర్చాలని ధర్నాకు దిగారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాప కులుగా తీసుకోవాలనే ప్రధాన డిమాండ్ తో వారు ఆందోళ నకు దిగారు. నిరసన తెలిపిన వారు అక్కడి అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు.

రైలు ఢీకొని గ్యాంగ్ మెన్ మృతి

అక్షర దర్బార్, జనగామ: జనగామ జిల్లాలో రైలు ఢీకొని గ్యాం గ్ మెన్ మృతిచెందాడు. నిడి గొండ గ్రామానికి చెందిన గొరిగె మధు గ్యాంగ్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా బుధవారం రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో పనులు చేస్తుండగా రైలు ఢీకొని మృతి చెందాడు.

పోలీసుల వాహనంపై మావోయిస్టుల దాడి

అక్షర దర్బార్, బీజాపూర్: ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో ఇటీవల వరుసగా భారీ ఎన్ కౌంటర్లు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఎన్ కౌంటర్లలో పలువురు మావోయిస్టులు మృతిచెందారు. ఈ సంఘటనలు మావోయిస్టులకు పెద్ద దెబ్బ. పోలీసులపై ప్రతీకారం తీర్చుకోవాలని చూసిన మావోయిస్టుల ఆపరేషన్ ఫెయిల్ అయిందని చెప్పవచ్చు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఫర్సెగఢ్ సీఏ వాహనంపై మావోయిస్టులు దాడికి దిగారు. సీఏ ఆకాష్ ప్రభుత్వ పని మీద ఓ సైనికుడితో కలిసి బీజాపూర్ కు వెళ్తుండగా దాడి చేశారు. ఈ దాడిలో సీఏ తృటిలో తప్పించుకున్నారు.